
# మార్కుకీ మార్కుకీ మధ్య

లేక సెప్టెంబరు...

'శంబు'




'పరీక్ష అంటే—

ప—పండగ మామూలులాగ,

రీ—రివాజుగా,

క్ష—క్షవరమయ్యేది

పరీక్ష" అని మొదలుపెట్టారు గురూజీ సిగరెట్టు వెలిగించి.

నేను శ్రద్ధగా వింటున్నాను చెప్పమని అడిగినది నేనే కాబట్టి. ఈ పరీక్షల గురించి గురూజీకి తెలిసినంత కథా కమామిషూ మా పరగణాలలో ఎవరికీ తెలియడానికి వీలులేదు. ఎందుకంటే— వారు పరీక్షలమీద అనేక రకాల పరిశోధనలు చేసి కిటుకులు బోలెడు కనిపెట్టిన అనుభవశాలి. వారు వెళ్ళిన ఒక్కొక్క పరీక్షకి గుర్తుగా వారి జుట్టులో ఉన్న ప్రతీ నెరిసిన వెంట్రుక అతిశయంతో మెరిసిపోతూ ఉంటుంది. అనేక సంవత్సరాలు తపస్సుచేసి మోక్షమార్గం తెలుసుకున్న జ్ఞానికి మల్లే, వారి ముఖానికి చుట్టూ దివ్యతేజస్సు వారి పూర్వకాలంలో వచ్చే మార్కులని జ్ఞప్తికి తెస్తూ తెల్లగా 'సున్న'లాగ ఉంటుంది.

"నా ముఖంకేసి ఏం చూస్తావు! చెప్పేది శ్రద్ధగా విను" అని నన్ను చివాట్లేసి మళ్ళీ చెప్పడం ప్రారంభించారు గురూజీ.

"అసలీ పరీక్షలనేవి ఇప్పుడు కొత్తగా వచ్చినవి కాదు. తరతరాలుగా పురాణకాలంనుంచీ వస్తున్నాయి. మహామహా పతివ్రత అయిన సీతాదేవికికూడా శ్రీరాముడు అగ్నిపరీక్ష ఒకటి పెట్టి అందులో పాసైన తర్వాతనే మళ్ళీ ఏలుకున్నాడట."

హరికథ వాతావరణం వచ్చి నేను ఆవలించాను. నా నోట్లో సిగరెట్టుపెట్టి నన్ను స్వప్రలోకి తెచ్చారు గురూజీ.

"అసలు ప్రశ్న అంటే ఏమిటి?" అని నన్ను ప్రశ్నించారు గురూజీ నా స్టాండర్డ్ ఏ మాత్రం ఉందో తెలుసుకుందామని.

నేను— నిజం చెప్పొద్దూ! వెర్రి—మొహం వేశాను.

"చూశావా? ఇలా ఇవతలివారిచేత వెర్రి మొహం వేయించేదే 'ప్రశ్న' అనే పదార్థం. ఇట్టు

వంటి ప్రశ్నల తోరణమే పరీక్ష అనే యజ్ఞం."

"అది సరే గురూ ! వాళ్ళు అడిగిన ప్రశ్నలకి మనకి సమాధానం తెలియనంతమాత్రాన మనకి విజ్ఞానం లేనట్లేనా ? ఒకవేళ మనకి విజ్ఞానం లేకపోయినా అదృష్టవశాత్తు వాళ్ళు అడిగిన ప్రశ్నలకి సమాధానం తెలిస్తే మనకి అంతా తెలిసినట్టేనా ?.... ఏమిటో గురూ ! అందుకే నా కీ పరీక్షా విధానం నచ్చలేదు" అన్నాను పరీక్షల మీద నా అభిప్రాయం వెలిబుచ్చుతూ.

"అవును నువ్వు చెప్పింది నిజమే ! పూర్వకాలంలో గురుకుల విద్యావిధానం ఉండేది. సదరు గురువు తన శిష్యుడిని అనేక విధాల పరీక్షించి చివరికి సర్టిఫికేట్ ఇచ్చేవాడుట. అయినా కొంతమంది శిష్యులు గురువుగారి ఆడంగుల జోలికి పోయి ఫైనల్స్‌లో ఫెయిలై పోయినట్టు బోలెడు దాఖలాలు ఉన్నాయి పురాణాల్లో. ఏది ఏమైనా మొత్తానికి ఈ పరీక్షలు విద్యార్థుల పాలిటి యమగండాలు" అని సిగరెట్టు గట్టిగా పీల్చి పొగ నిట్టూర్చారు గురూజీ విద్యార్థుల మీద ప్రేమ ఉట్టిపడేలా.

"అందుకే సర్కారువారు మద్యనిషేధం బదులు ఈ పరీక్షలు నిషేధించవలసినది" అన్నాను ఈ తప్పంతా ప్రభుత్వానిదే అనే ఉద్దేశంతో.

"ప్రభుత్వం అనగా ప్రజలు; అంటే మనమే. మనకి మనమే ఏర్పాటు చేసుకున్నామన్నమాట ఈ పరీక్షలు. ఒక విధంగా చూస్తే పరీక్షలు ఉండాలి. అందరూ ఫెయిలవ్వాలి. లేకపోతే దేశం బాగుపడదు" అన్నారు గురూజీ.

"పరీక్ష ఫెయిలవ్వడం ప్రతీ విద్యార్థియొక్క జన్మహక్కు" అని వివాదం చేశాను నేను ఆవేశంతో.

ఇంతలో "పరీక్షకీ జై !" అంటూ చందూ ప్రవేశించాడు. వాడిని చూడగానే నా గుండె కరిగిపోయింది. ఎల్లప్పుడూ హుషారుగా ఉండే చందూ అలా జాలిగొలిపే వాలకంతో వచ్చేసరికి నాకు ఏడుపొచ్చింది. కానీ వాడు మనసులో అగ్ని–పర్వతాలని దాచుకుని పైకి మాత్రం సరదాగా కన్పించడానికి ప్రయత్నిస్తూ మళ్ళీ ఒక్కసారి గట్టిగా "పరీక్షకీ జై !" అని అరిచాడు.

గురూజీ—గొంతు గద్గదమైంది "చందూ...." అన్నారు.

"గురూ! నేను ప్యాసయిపోయాను గురూ...... నన్ను క్షమించు" అని వాడు గుండె కరిగేలా ఏడ్చాడు.

గురూజీ కూడా కన్నీరు తుడుచుకుని ప్రేమతో వాడిని పైకి లేవదీసి "చందూ.... ఏడవకు.... కష్టాలు మంచివారికే వస్తాయి" అని ఓదార్చారు.

వాడి మనసులో అంతవరకూ దాచుకున్న అగ్ని పర్వతాలు ఒక్కసారిగా బద్దలయ్యాయి.

"ఇంతకాలం మనం ఐకమత్యంతో అన్ని పరీక్షలు ఫెయిలౌతూంటే, మన స్నేహాన్ని చూసి ఓర్వలేక మామయ్య నన్ను మార్కులు వేయించి పాస్ చేయించాడు" అని బావురుమన్నాడు.

"పేపర్లో ఉన్నది నీ నెంబరు కాదేమో సరీగ్గా చూశావా ?" అని వాడికి ధైర్యం చెప్పబోయాను.

"ఖచ్చితంగా నాదే ! నా కళ్ళారా చూశాను."

"ముద్రా రాక్షసం అయిఉంటుంది. నీ నెంబరు పడటానికి వీల్లేదు" అన్నారు గురూజీ ధీమాగా.

"అటువంటిదేమీకాదు. ఇదంతా మా మామయ్య పన్నిన కుట్ర.... అయ్యో !.... మీరు నన్ను అపార్థం చేసుకుంటారేమో" అని వలవల విలపించాడు చందు.

"మీ మామయ్య చేసిన తప్పుకి నిన్ను శిక్షించేంత మూర్ఖులంకాదు మేం" అన్నాను నేను భారంగా మరే మనాలో తెలియక.

"నువ్వు పాసైనా, ఫెయిలైనా సరే ! మనమంతా మునపటిలాగే ఐకమత్యంగా ఉంటాం !" అని గురూజీ హామీ ఇచ్చాక, వాడు మళ్ళీ మామూలు మనిషి అయ్యాడు.

"ఇంతకీ నువ్వు ఫెయిలయినట్టేనా" అని నన్ను ప్రశ్నించాడు చందు ఆతృతతో.

"ఓ" అన్నాను ఆనందంతో

"గుడ్. కంగ్రాచ్యులేషన్స్" అన్నాడు వాడు హృదయపూర్వకంగా. గురూజీ ఆనందబాష్పాలు తుడుచుకున్నారు.

అంత సంతోష సమయంలో కూడా నాలో ఏ మూలనో దాగొనిఉన్న భయం పైకి వచ్చేసింది.

"ఎందుకలా భయపడుతున్నావ్ ?" అనడిగారు గురూజీ ఆప్యాయంగా.

"అదికాదు గురూ.... నేను క్రిందటిసారి ఎలా ఫెయిలయ్యానో అలానే ఈ సారికూడా ఫెయిలయ్యాను కదా! కానీ, మానాన్న ఈ మారు ఎలా, తంతాడో అని భయంగా ఉంది" అన్నాను భయపడుతూ.

గురూజీ ఆవేశపూరితులయ్యారు. పరీక్షపోయిన వారికి ఇటువంటి క్లిష్టపరిస్థితులు రావడానికి కారణభూతమైన సంఘాన్ని చీదరించుకున్నారు.

"మనమేమీ చెయ్యలేం గురూ" అన్నాను నిరాశతో !

"అవును. ప్రపంచం అంతా అజ్ఞానాంధకారంలో ఉంది. పరీక్షపోయినంత మాత్రాన మనిషిని

45—వ పేజీ చూడండి



# మార్చికి మార్చికి మధ్య

13 వ పేజీ తరువాయి

చులకన—చేయడం అన్యాయం. ఏ కోణంనుంచి చూసినా, పరీక్ష ఫేలవడం చాలా అవసరం. అసలు పరీక్ష క్షవరమైతే, తిరుపతి వెళ్ళొచ్చినంత పుణ్యం వస్తుంది'' అన్నారు గురూజీ.

"అవును గురూ! మనం ఎన్నిసార్లు ఫేలైతే అన్నిసార్లు పుటం వేసినట్లు విజ్ఞానం పరిశుద్ధి చెందుతుంది'' అని నేను గురూజీని బలపరచాను.

చందు నిర్లిప్తంగా లేచి మంచున్నాడు. "నాకిప్పుడు డిగ్రీ చేతికి వచ్చిందని, అది చేతిలో పట్టుకుని గౌను వేయించుకుని దుర్యోధనుడిలా ఫోటో తీయించుకోగానే సరా! మీకున్న ఫౌండేషన్ నాకేది గురూ ?....'' అని వాపోయాడు.

"అవును. నిజమే ! ఎలాగ సందర్భం వచ్చింది కాబట్టి చెబుతాను. ఓ కథ వినండి....అనగా అనగా అజ్ఞాన్, విజ్ఞాన్ అని ఇద్దరు కవలలు ఉండేవారు. వాళ్ల తండ్రిగారి ఆదేశానుసారం అజ్ఞాన్ ఇంజనీరింగ్‌లో చేరి నాలుగేళ్లు తిరిగేలోగా ఇంజనీర్లై మరో ఆరేళ్లలో పెద్ద ఇంజనీర్లైపోయాడు. ఇంతలో (పదేళ్లలో) విజ్ఞాన్ యం. బి. బి. యస్. డిగ్రీతో మెడికల్ కాలేజీనుంచి బయట పడ్డాడు. మరో రెండేళ్లతర్వాత ఒకరోజు దేశద్రోహం నేరం క్రింద అజ్ఞాన్ని పోలీసులు అరెస్టు చేశారు. దానికి కారణం అతను కట్టించిన ఒకవంతెన అకస్మాత్తుగా పడిపోడం. అందుకు కారణం నాలుగేళ్లలో ఇంజనీరైన మిడిమిడి జ్ఞానం. కానీ విజ్ఞాన్ మాత్రం గొప్ప డాక్టరయ్యాడు. చాలా గొప్ప డాక్టరని పెద్దపేరు సంపాదించుకున్నాడు. దానికి కారణం అతను పదేళ్ళపాటు పరిశ్రమచేసి మెడికల్ కాలేజీలో సంపాదించిన తరుగులేని విజ్ఞానం కాబట్టి దేశ సంక్షేమదృష్ట్యా చూసినా, పరీక్షల ఫేలవడం చాలా అవసరం'' అని పెద్ద ఉపన్యాసం ఇచ్చారు గురూజీ.

గురూజీ చెప్పిన కథ విన్న పిమ్మట నాకు కూడ ఒక కథ జ్ఞాపకం వచ్చింది. "చెప్పనా గురూ'' అని గాను. "చెప్పు'' అంటూ "ఊఁ'' కొట్టడం ప్రారంభించారు గురూజీ.

"అనగా అనగా ఒక ఊళ్లో సహనకుమార్ అని ఒక యువకుడు హైస్కూలులో అనేకసార్లు చాలా పరీక్షలు ఫేలైనవాడై, చివరికి స్కూలు ఫైనల్‌లో కూడా తప్పి, కాలం వృధా చెయ్యక బజార్లలో తిరుగుతూ బోలెడంత ప్రపంచ జ్ఞానం సంపాదించాడు. అతను ఈ విధంగా ప్రపంచ జ్ఞానం కోసం పరీక్షలని త్యాగంచేస్తూ వచ్చాడు. కానీ అతనిలోఉన్న పిపాసని వాళ్ల నాన్న అర్థం చేసుకుని ఇలా లాభంలేదు; నీ దారి నువ్వు చూసుకో అన్నాడు. అంతట సహనకుమారుడు తన ప్రపంచ జ్ఞానాన్ని, పలుకుబడిని కొలుచుకుందామని కౌన్సిలర్ ఎలక్షన్స్‌లో పోటీచేసి, ఎన్నికల పరీక్షలో కూడా ఫేలయ్యాడు. అయినా అతను పట్టిన పట్టు వదలకుండా వచ్చే ఎన్నికలలో ఎం. ఎల్. ఏ. గా పోటీ చేశాడు. అయితే అప్పుడు అతనిపై పోటీచేసిన మిగిలిన ఇద్దరు పెద్దమనుష్యులు అమాంతం వియ్యంకులయ్యారు. వాళ్లు మర్యాదకోసం "మీరు పోటీ చెయ్యండి అంటే మీరు'' అనుకునేలోపులో


శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గృహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, వీడిపోయిన భార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. రూ. 2 ఎం.ఒ. చేయండి. నెలల వారీగా 12 నెలలకు 1 సం॥రం జాతకం రూ 2. పూర్తి పేరు, జాబు వ్రాసినవెంటనే తెలిపినచాలును

హనుమాన్ జ్యోతిషాలయము,

10వ లైను, అరండల్‌పేట, గుంటూరు-2.



హిందీ సులభంగా ఎలా నేర్చుకోవడం?

2 హిందీ స్వయంశిక్ష


3 భాగము

తెలుగు ఎరిగిన యువతీయువకులు హిందీ ధారాళముగా మాట్లాడను, చదువను, వ్రాయను అత్యల్ప కాలంలో నేర్చుకొనుటకు సులభమైన పద్ధతిలో, తేలికైన భాషలో వివరించబడినది. వెల రు. 4–50 పోస్టుఖర్చు 0–85.

బి. వి. జగన్నాధ్ కంపెని,

3, మునియప్ప మొదలివీధి, మద్రాసు–1.






రకములో విశిష్టమైనది...

ఖర్చు తక్కువతో తిరిగేది...

గణేష్ డిలైట్ ఫానులకు మంచి పనితనము. ఎట్టి ఒడుదుడుకు లేకుండా తక్కువ ఖర్చుతో ఏళ్ళ తరబడి పనిచేయుటము మొదలైన ఫానుకు ఉండవలసిన ముఖ్య లక్షణాలన్నీ ఉన్నాయి. కాని ఇంతకంటే కూడా గణేష్ డిలైట్ ఫాన్స్‌లో నవ్యత ఒకటుంది. ప్రతి బ్లేడు కూడా అతి కచ్చితంగా శాస్త్ర సమ్మతమైన కోణంలో తగిలించబడింది-బ్లేడును తిప్పటం వంచటంగాని ఇతర పరిచేతలుగాని అవసరంలేదు. ప్రతి గణేష్ డిలైట్ ఫాను కూడా డిజైనులో అందంగా వుండి, విశాలంగా అత్యధికంగా గాలిని కలిగిస్తుంది



గణేష్

డిలైట్ ఫాన్స్

గణేష్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

84-85 నజఫ్‌గర్ రోడ్, న్యూఢిల్లీ 15

మద్రాసు డిపో: గణేష్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

నెం. 2, తంబుచెట్టివీధి మద్రాసు. (ఫోన్ నెం. 21680)

# మహర్షికి మహర్షికి మధ్య

నామినేషన్ గడువు దాటిపోయింది. సహానకుమార్ ఏక(గీవంగా ఎం. ఎల్. ఏ.గా ఎన్నికయ్యాడు. విద్యావిషయంలో అతని అనుభవాన్ని పురస్కరించుకుని సర్కారువారు అతన్ని విద్యాశాఖా మంత్రిగా చేశారు. అతనంత ఉచ్ఛస్థితికి రావడానికి కారణం పరీక్ష ఫేలవడం. ఆ సమయంలో అతను పరీక్ష ఫేలవకుండా పాసయిఉంటే, మంత్రి అయ్యేవాడు కాడుకదా !'' అని నేను కథ పూర్తి చేసేసరికి గురూజీ పొంగిపోయి చప్పట్లు కొట్టేశారు.

చందు మాటుకు చలనంలేకుండా ఏదో ఆలోచిస్తున్నాడు. పాపం! పరీక్ష పాసయిపోయినందుకు బెంగపెట్టుకున్నాడేమో అన్పించింది నాకు.

"జరిగిందేదో జరిగిపోయింది. విచారించకు'' అని గురూజీ ఓదార్చబోయారు.

"అదికాదు గురూ! మీరు ఇద్దరూ చెరొక చెప్పారు. నేనుకూడా ఒకటి చెప్పొద్దా'' అనె చందు.

"సరే చెప్పు'' అన్నాం.

చెప్పడం ప్రారంభించాడు చందు.

"ప్రవీణ్ అనేఒక కుర్రా డుండేవాడు. ...హైస్కూలు దశలోనే అనేకసార్లు ఫేలై అందరిచేత అనేక మెప్పులు బడశాడు. ఇంతలో యుక్త వయస్కు డయ్యాడు. "పెళ్లి చేద్దాం'' అనుకున్నారు పెద్దలు. కాని కట్నం ధర ఎక్కువ పలకలేదు పరీక్ష పోయింది కాబట్టి. అది అతనికి తీరని అవమానంగా తోచింది. వెంటనే ఎవరికీ చెప్పకుండా రైలెక్కి చెన్నపట్నం చక్కా పోయాడు. తిన్నగా ఒక స్టూడియోకి వెళ్లాడు. పని కావాలన్నాడు. "నీకు నటన వచ్చునా?'' అని అడిగారు. "నాట్యంకూడా రాద''న్నాడు. "కెమెరా వచ్చునా ?'' అనడిగారు. "సౌండ్‌కూడా రాద''న్నాడు. "మ్యూజిక్ వచ్చునా ?'' అని అడిగారు. "ఆర్టు కూడారాదు'' అన్నాడు. "అయితే నువ్వు తప్పకుండా డైరక్టరవ్వాలి'' అన్నారు. వెంటనే అతడిని దర్శకుణ్ణి చేసారు. తన స్వీయచరిత్రని కావలసినంత ట్రీట్‌మెంట్ ఇచ్చి సినిమా తీశాడు. బ్రహ్మాండమైన హిట్ అయింది. తరవాత అతనేది తీసినా తిరుగులేని బాణమైపోయింది. స్వల్పకాలంలో అతను ప్రొడ్యూసరై, రెండు స్టుడియోలని మూడుకార్లని, నాలుగు స్టార్లని కొనుక్కున్నాడు. అతనే కాని అప్పుడే కాని పరీక్ష పాసయిఉంటే, అంత గొప్పవాడయ్యేవాడుకాడుకదా!''అన్నాడుకథపూర్తిచేసి.

నేను చప్పట్లు కొట్టాను. గురూజీ మాత్రం లేచి నుంచున్నారు.

"కావాలంటె ఇటువంటి కథలు ఎన్నైనా చెప్పొచ్చు. కానీ, కబుర్లు చెపుతూ కూర్చుంటే లాభంలేదు. అసలు మన విద్యావిధానం ఇలా తేలిపోవడని ...కారణం ఏమిటో కనుక్కోవాలి'' అన్నారు గురూజీ ఆవేశంతో మంచినీళ్లు త్రాగి.

"మరి మీ పరిశోధనల ఫలితం ఏమైంది గురూ ?'' అనడిగాడు చందు.

నేను లోపలికి వెళ్లి, గురూజీ పరీక్షలమీద పరిశోధనలు చేసి, విద్యావిధానంమీద తయారుచేసిన ప్రయోగ ఫలితాల కాగితాలు తెచ్చాను.





ఓహో! ఉత్సాహకరమైన హాయి గొలుపుతుంది! లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానం. లైఫ్‌బాయ్! మురికిలోగం క్రిములను కడిగివేస్తుంది. లైఫ్‌బాయ్ వల్ల కుటుంబములో అందరి జీవితం... ఆరోగ్యవంతం!

ఎక్కడ
లైఫ్‌బాయ్ ఉన్నదో
అక్కడ ఆరోగ్యము ఉన్నది

L. 38-83 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

## మార్క్సుకీ మార్క్సుకీ మధ్య

అందులోంచి ఒక కాగితం తీసి చదవడం ప్రారంభించారు గురూజీ:

"ది ఎలివెన్ కాజెస్ ఫర్ ది డిజనరేషన్ ఆఫ్ అవర్ ఎడ్యుకేషన్:

1. తప్పించుకోలేక విద్యార్థి చదివితే—తప్పదు కాబట్టి చదువు చెబుతాడు గురువు.

2. అసలు చెప్పడానికి సరిగ్గా రాదు గురువుకి. చెప్పినా అర్థంకాదు శిష్యుడికి (అర్థం అయినా వ్యాపకం ఉండదు.)

3. చిన్నప్పటినుంచీ సహవిద్య విద్యార్థులకి అలవాటులేదు కాబట్టి కాలేజీ వాతావరణంలో ఆకర్షించేటట్లు కన్పించే మార్పు ఉంటుంది.

4. విద్యార్థులలో కూడా క్రమశిక్షణ లోపించడం జరుగుతోంది.

5. సామెత చెప్పినట్లు కోటి విద్యలూ కూటి కోసమే! (విజ్ఞానం కోసం మాత్రంకాదు)

6. విద్యా—విధానంలో ముఖ్యంగా నిబంధనలు, నియమావళి విద్యార్థులకి అనుకూలంగా లేవు.

7. పూర్వకాలంలో విద్యార్థికి అర్హతలు వినయం, విధేయత; కానీ, ఇప్పుడు—కులం గోత్రం, పేరా పలుకుబడీ.

8. విద్యార్థులు చదువుమీదకంటే ఇతర కార్యక్రమాలలో ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు.

9. యువక సహజమైన ప్రేమకి విద్యార్థులు లొంగిపోతున్నారు. (ఈ తప్పు ఎవరిదీకాదు)

10. ఈ విధంగా— ఎంత చెప్పకపోయినా, చెప్పినవి ఎంత వినకపోయినా, విద్యార్థికి కొంత విజ్ఞానం వచ్చితీరుతుంది. అతని విజ్ఞానాన్ని ఏ విధంగా తెలుసుకోవాలనేది ప్రస్తుత పరీక్షా విధానానికి తీరని సమస్య.

11. ఒకవేళ విద్యార్థి వచ్చిరాడి పాసైనా, నిరుద్యోగం ఎదురవుతోంది కాబట్టి చేలవడం మంచిది."

గురూజీ—గొప్పతనానికి నేనూ, చందూ జోహర్లర్పించాం. ఇంత అఖండ మేధావి అజ్ఞాతంగా ఉండిపోవడం దేశానికి తీరని నష్టం అనిపించింది. గురూజీ—పరిశోధనలతోపాటు, వారి జీవిత చరిత్ర కూడా అచ్చువేయించి ప్రజలకి అందివ్వడం చాలా అవసరం అని తోచింది నాకు. అందుకే అడిగాను "గురూ.... మీ జీవితచరిత్ర ఒక్కసారి చెప్పి మమ్ము పావనంచెయ్యి" అని.

గురూజీ పొంగిపోలేదు కాని, చెప్పడం ప్రారంభించారు. చందు కలం, కాగితం తీసుకుని—రాసుకోడం మొదలుపెట్టాడు.

"నా జీవితంలో చాలా కాలం విద్యాభ్యాసంతోనే గడిచింది. క్లుప్తంగా చెపుతాను వినండి.

అసలు నాకు ఈస్టిండియా కంపెనీ రోజులలో అక్షరాభ్యాసం జరిగింది. అప్పటినుంచీ నాకు జ్ఞానం వచ్చేవరకూ మా నాన్న నా సాళాలన్నీ చదివి, ఏదీ కిందామీదావడి నన్ను స్కూల్‌ఫైనల్ వరకు తీసుకువచ్చాడు.

నేను స్కూల్‌ఫైనల్‌లో ఉండగా ఒకరోజు మా ఊళ్లో ఉన్న రావి చెట్టుదగ్గర కూర్చున్నప్పుడు నాకు జ్ఞానోదయం అయింది. అప్పటినుంచీ తిరిగ్గా, తాపీగా విద్యాభ్యాసం చేస్తున్నాను. పరిగెట్టే పాలు త్రాగేకంటే నిలబడి నీళ్లు త్రాగడం


'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్‌తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4" × 2", 4" × 4" సైజులు ప్రతి ...

### నవగ్రహ కీర్తనలు

సుప్రసిద్ధ "గానకళా బోధిని" గ్రంథకర్తలైన శ్రీ N. C. పార్థసారధి, శ్రీమతి ద్వారకా పార్థసారధిగార్లచే శ్రీ ముత్తుస్వామి దీక్షితుల వారి నవగ్రహ కీర్తనలు టీకాతాత్పర్య, స్వర సాహిత్య రాగలక్షణములతో శ్రీయుతులు ప్రొఫెసర్ సాంబమూర్తి, మైసూరు వాసుదేవాచారి, ద్వారం వెంకటస్వామినాయుడు, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగార్ల చక్కటి అభిప్రాయములతో వెలువడినది. వెల రు. 3/- పోస్టేజి 73 న. పైసలు అదనం. ప్రతులకు:

ప్రిన్సిపాల్, మద్రాసు సంగీతకళాశాల
గోపాలపురం, మద్రాసు-6.

### మంచి పుస్తకాలు

జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:- ... రూ 3-50
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు... ...రూ. 3-50
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు. ......రూ 3 50
అమ్మక రహస్యాలు:- వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు. రూ. 6-00
ఉద్యోగదర్శిని:- మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు,రూ.5-00
ఆత్మజ్ఞానము:- శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు. రూ 2-50
పోష్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీయింటికి పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

### మంచి రహస్యం

గ్లోరియా ద్రవాన్ని మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును ముఖంలోముడిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును. ఎండకు వచ్చే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును
వెల రూ 1-75 అన్నిషాపుల్లో దొరకును

JANITA PRODUCTS ELURU. A.P.

## బర్క్లీ




10 సిగరెట్లు
35 న. పై.

కమ్మని రుచి
ధారాళమైన పొగ

ప్రతి బర్క్లీ సిగరెట్టు పెట్టెమీదవున్న నక్షత్రం మార్కు.
ఇది ప్రఖ్యాతమైన డబ్ల్యు. డి. & హెచ్. ఓ. విల్స్ నాణ్యత కలిగివున్న వస్తువుకి గ్యారంటీ.

## మార్చికీ మార్చికి మధ్య

తరువాయి:

ఈ విధంగా నేను నిండుకుండ తొణకదన్నట్లు నడుస్తుండగా బోర్డువారు నా ఎస్. ఎస్. ఎల్. సి. రిజిష్టర్లో పేజీలన్నీ నిండుకున్నాయన్నారు. అప్పుడు మెట్రిక్యులేషన్ ప్రారంభించాను.

కానీ, నేను ఆ సంగతి పూర్తిగా అంతు చూడకుండానే, మా బామ్మ దేవుణ్ణి ప్రార్థించి నన్ను పాస్ చేయించింది.

పట్నం పంపించి, నన్ను కాలేజీలో చేర్పించారు. కొన్నాళ్లకి ఆ కాలేజీవాళ్లు నాకు నమస్కరించి "అయ్యా! మీకు మేం విద్యనేర్పగల సమర్థులం కాదు. క్షమించండి" అన్నారు. "సరే" అని వాళ్లని క్షమించి మరో కాలేజీకి వెళ్లాను. వాళ్లని కూడా క్షమించ వలసివచ్చింది. ఈ విధంగా అశ్వమేధయాగం చేసి నట్లు ఆంధ్రప్రదేశ్ అంతా పర్యటించాను.

ఇది ఇట్లుండ—మా ఊళ్లో కాలేజీ స్థాపిం



వారు. నా చిన్నప్పటి క్లాస్‌మేట్ ఒకడు అక్కడ ప్రిన్సిపాల్ అయ్యాడు. కాలేజీ అంతా నా చేతిలో పెట్టి, దీవించమన్నాడు; దీవించాను. నేను కూడా అక్కడ చేరాను. పాపం! వాడు చాలా సంబర—పడి పోయాడు. ఆ రోజుల్లో ఇంటర్మీడియట్‌ని ఎఫ్. ఏ. అనేవారు.

ఇంతలో హిట్లర్—యుద్ధం ప్రారంభమైంది. నా చదువయితే పూర్తయింది కాని, పరీక్షలు మాత్రం మిగిలిపోయాయి. ప్రపంచయుద్ధం ముగిసింది. అప్పటికి నా దండయాత్రలు మొత్తం ఇరవయ్యొకటి. అందుకనే ఆ రోజుల్లో కొందరు నన్ను ముద్దుగా 'ఘజనీ మహమ్మద్' అని పిలిచే వారు.

తర్వాత మనకి స్వాతంత్ర్యం వచ్చింది. ఆ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రాజమండ్రీ సెంట్రల్ జైలులోఉన్న ఖైదీలని విడుదలజేశారు. విశ్వవిద్యాలయంవారు నాలాంటి మహారాజ పోషకు లని పనిగట్టుకుని మరీ పాస్‌చేశారు.

నా కేం చెయ్యాలో తోచలేదు. నా ఓర్పు, నేర్పుని, దేశసేవా పిపాసను అర్థం చేసుకున్న మిత్రుడొకడు నన్ను డాక్టరీ చదివి లోక—కళ్యాణం చెయ్యమన్నాడు. ఆ రోజుల్లో సెనేట్, సిండికేట్ మెంబర్లంతా ఒక ప్పుడు నాకు జూనియర్లే కాబట్టి ఏదో ఏర్పాటు చేసి నాకు మెడికల్ కాలేజీలో సీటు ఏర్పాటు చేశారు.

ఆ రోజుల్లో నేను ఇంగ్లీషులో మాట్లాడితే మహామహా పండితులుకూడా అందులో గ్రామర్ కోసం వెదికి విఫలురయ్యేవారు. ఇది జరిగి సుమారు పుష్కరం అయింది. అప్పటినుంచి ఓపిగ్గా వైద్య విద్య అభ్యసిస్తున్నా' అని గురూజీ మధ్యలో ఆపి సిగరెట్టు వెలిగించారు.

నేను ఆశ్చర్యం పట్టలేక "ఐతే గురూ !.... ఇప్పుడు మీరు మెడికల్ స్టూడెంటా ? !" అని అడిగాను.

"మరే" అన్నారు గురూజీ సిగ్గుపడబోయి గర్విస్తూ.

చందూ మూర్ఛపోయాడు. కాస్సేపయ్యాక వాడే లేచి, "గూరూ ! మీ జీవిత చరిత్ర విశ్వవిద్యా లయంవారు తమ స్వంత ఖర్చులమీద అచ్చు వేయించు కోవాలి" అని చెప్పి మళ్లీ మూర్ఛ పోయాడు.

నేను కూడా కాసేపు అలాగే అచేతనంగా ఉండి పోయాను. తర్వాత ఏమనాలో తెలియక, "సయం గురూ! కొంపదీసి మీ రిది పాసయిపోలేదు.... లేక పోతే...." అనబోతుంటే—

"ఎందుకు పాసవుతాను"అని నన్ను కోప్పడి, "నేను ఎప్పుడు పరీక్షకి వెళ్లినా పరీక్షాధికారు లంతా నా ఫెయిల్యూర్‌ని ఏకగ్రీవంగా ఆమోదించే వారు. కాని వారిలో ఓపిక నశిస్తోంది. పైగా 'నేషనల్ ఎమర్జన్సీ' కాబట్టి నే నీమారు పాసయి పోవచ్చు" అన్నారు గురూజీ గద్గద స్వరంతో ! నాకే కాకుండా, వారికి కూడా కళ్లలో నీళ్లు తిరిగాయి.

"గురూ ! మీలాంటి మేధావులెందరో ఇలాగే అజ్ఞాతంగా ఎక్కడో చాలామంది ఉండేఉంటారు. మనం వాళ్లని కూడా వెలుగులోకి తీసుకువచ్చి దేశాన్ని ఉద్ధరించాలి" అన్నాను నేను దేశసేవకోసం కంకణం కట్టుకుంటూ.

అప్పటికి చందు పూర్తిగా కోలుకున్నాడు. కళ్లు తెరిచాడు. "నే నెక్కడున్నాను ?" అనడిగాడు


మనోరంజకమైన మధురసువాసనతోకూడిన
పరిమళ హెయిర్ ఆయిల్



• జాస్మిను, రోజు, లెవెండరు సువాసనలలో దొరకును.
• మెదడునకు చల్లదనము నిచ్చును...
• శిరోజములను నిడువుగ, నల్లగ వుంచును.
• స్వచ్ఛమైన కొబ్బరినూనెతో తయారుచేయబడినది.

మట్టుపల్లి గోపాలకృష్ణమూర్తి, బి. కాం;
మాన్యుఫాక్చరర్సు రిప్రజంటేటివ్స్, గుంటూరు - 1.

ప్రతిఒక్క బాటిలుకు 63 సం॥ క్యాలెండరు ఉచితం.



# పామొలీవ్ లవెండర్

హుందాగాను... అందముగాను...
వుండు మనోహరమగు సువాసన !




ఇవి యిప్పుడు మీకు పామొలీవ్
టాల్కులో లభించును. కొంచెము
పామొలీవ్ లవెండర్ మీ చర్మము
మీద చల్లుకొన్నచో, ఉత్తేజపరచే
సువాసన మీ చుట్టూవెదజల్లును.
పామొలీవ్‌ను వాడి ఎల్లప్పుడూ
తాజాగాను, ఆహ్లాదముగాను వుండండి.

పామొలీవ్ డీలక్సు-17 విదేశీ సువాసనలుగల మిశ్రమము !

PT. G. 6. TEL

సినిమాలోలా.

''ఇక్కడే'' అన్నాను.

వాడు మూర్ఛపోయిన తర్వాత జరిగిన కథ అంతా చదివి వినిపించాను.

''అయితే మనం గురూజీ నాయకత్వంలో ఒక ఉద్యమం లేవదియ్యాలి. 'పరీక్ష తప్పిన పట్టభద్రుల పరిషత్' ఏర్పాటుచేసి తోటి సోదరుల ప్రతిభని దేశదేశాల చాటాలి. లెండి ! లెండి ! పరిగెత్తండి ! పదండి ముందుకు ! పదండి ముందుకు తోసుకోకుండా 'క్యూ'లో— వాలో యువక రక్తం పొంగుతోంది. నా హృదయమూనె సలసలా కాగుతోంది'' అని గట్టిగా అరిచాడు చందు.

గురూజీ చందూకి గ్లాసెడు మంచినీళ్లిచ్చి ఉపశమింప చేశారు.

''ఇలా ఆవేశపడితే లాభంలేదు. నిదానంగా కూర్చుని నిర్మాణ కార్యక్రమం ఆలోచించాలి'' అన్నారు గురూజీ.

''అయితే పరీక్ష తప్పిన పట్టభద్రుల పరిషత్ ఇప్పుడే స్థాపిద్దాం'' అన్నాడు చందు.

''అవును 'సప్లిమెంటరీ స్టూడెంట్స్ అసోసియేషన్' స్థాపించి, కొన్ని నియమాలు, నిబంధనలు ఏర్పాటుచేసి మెంబర్లని చేర్చుకుందాం'' అన్నాను నేను కార్యరంగంలోకి దూకుతూ.

''ఈ పరిషత్‌లో సభ్యులవ్వాలంటే— అభ్యర్థి ప్రస్తుతం ఏదో ఒక పరీక్ష ఫెయిలయి ఉండాలి'' అన్నారు గురూజీ.

చందు నీరసించిపోయాడు. నేను ధైర్యంచెప్పాను: 'ఫర్వాలేదులే, నువ్వు హిందీపరీక్షకి కట్టి ఫెయిలయి ఇందులో చేరవచ్చు'' అని. దాంతో వాడు సర్దుకున్నాడు.

''సమితిలో సభ్యత్వం కాపాడుకోవాలంటే— అభ్యర్థి ప్రతీ మార్చి, సెప్టెంబరులో తన 'ఫెయిల్యూర్' రెన్యూ చేయించుకోవాలి'' అన్నారు గురూజీ గంభీరంగా.

''ఇది నిబంధన నెంబర్ టూ'' అన్నాను.

''మరే'' అన్నాడు చందు.

''అంతే; ఈ మాత్రం నిబంధనలు చాలు; ఇక కార్యక్రమం ఆలోచించాలి'' అన్నారు గురూజీ.

''అయితే మొట్టమొదటిది:— ఇకమీదట ఫెయిలయినవారి నెంబర్లే పేపర్లో ప్రకటించాలి'' అన్నాడు చందు.

''అంతే కాకుండా పరీక్ష రుసుములు ఒకేసారి కాకుండా, వీలయితే స్థిరాస్తి రూపంగా పుచ్చుకోవాలి. ఒక ఎకరం మాగాణి రాసి యిచ్చాం అనుకోండి ! దానిమీద వచ్చే సాలు ఆదాయం పరీక్ష రుసుముగా వాళ్లే జమకట్టుకోవాలి'' అన్నాను నేను.

''అలా అయితే లాభంలేదు. ఈ ఉద్యమం నాదాప యజ్ఞాన్ని మించిపోతుంది'' అన్నారు గురూజీ.

''సోసీ— ఎక్జామినేషన్—నెంబరు ఎవరికైనా చెప్పేందుకు వీలుగా జ్ఞాపకం ఉండేందుకు మనకి నచ్చిన నెంబరే రిజర్వుచేసుకునే ఏర్పాటు చెయ్యాలి'' అన్నాడు చందు.

''అబ్బే ! ఇదీ లాభంలేదు. తీరా మనం ఈ ఏర్పాటు చేశాక, కొంతమంది స్వార్థపరులు లక్కీ నెంబర్లు రిజర్వు చేయించుకుని పాసయిపోయి మన పరిషత్‌కి ద్రోహం చెయ్యవచ్చు'' అని కొట్టి పారేశారు గురూజీ.

నేను మరికొన్ని చెప్పుదామనుకున్నాను కానీ, గురూజీ ఏమంటారో అని సందేహించాను.

చందు ఏం చెయ్యాలో తెలియక బుర్ర గోక్కున్నాడు.

చివరికి గురూజీ ''సభ్యులంతా కూర్చుని ఆలోచిస్తే, అవసరమైనవి చాలా ఎదురవుతాయి కాబట్టి ముందు మనం బయల్దేరి ఊరూరా తిరిగి మన 'పరీక్ష తప్పిన పట్టభద్రుల పరిషత్‌లో మెంబర్లని చేర్పించాలి'' అని లేచి నుంచున్నారు.

చందు అనుసరించాడు.

నేను కూడా ''సరే'' అని బయల్దేరాను. మా ప్రవాసంలో మీ ఊరుకూడా వచ్చి మిమ్మల్ని తప్పకుండా కలుసుకుంటాం. ఉంటాను మరి. సెలవు !

★


''అన్నా ఎంతపని! నా మనుమల కోసం కొన్న ప్యారీ మిఠాయిలు చాలామటుకు తినేశాను!''



ప్యారీ మిఠాయిలు అనివార్యమైనవి. ప్రతీ వారు అభిలషిస్తారు. రుచికరమైనవి. పుష్టికరమైనవి.

రుచికరమైన ఈ రకరకాలను కొనండి

లాక్టో బాన బాన్స్ ● హెల్త్ ఫ్రూట్స్

కాఫీ టాఫీ ● సూపర్ బట్టర్ స్కాచ్

ప్యారీ అవునో కాదో గమనించండి రాపర్ మీద పేరు ఉంటుంది

Parry's

తయారి : ప్యారీస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు.

JWT/PRS/1985